RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బ్ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి186 పేజీలు 04 ఆదివారం21డిసెంబర్2025



# ఇదే స్ఫూర్తితో సత్తా చాటాలి

మన సాక్షి గొంతుక డెస్క్ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏందో చూపించారని, ఈ ఎన్నికల స్ఫూర్తితో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తాండూరు నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్‌లను శనివారం ఆయన హైదరాబాద్‌లోని బీఆర్ఎస్‌భవన్‌లో అభినందించారుదేశంలో మూడు శాతం ఉన్న తెలంగాణ 30% జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులను గెలుచుకున్నదన్నారు. రెండేండ్లు కొంత కష్టముంటుందని.. అధైర్యపడొద్దు.. తాము అండగా ఉంటామన్నారు. గ్రామాల్లో రైతులు కోపంతో ఉన్నారని, యూరియా కోసం యుద్ధా లు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. యూరియా కోసం కొత్తగా యాప్ తీసుకొచ్చారని.. షాపులో లేని యూరియాను యాప్‌లో ఎట్ల తెస్తారని కేటీఆర్ ప్రశ్నించారు.

## జాబ్ క్యాలెండర్ అమలు సక్సెస్

మన సాక్షి గొంతుక డెస్క్ ఉద్యోగాల భర్తీపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అబద్ధాలు అందంగా వల్లెవేశారు.అమలు చేయని జాబ్ క్యాలెండర్‌ను అద్భుతంగా అమలు చేస్తున్నట్టు వివిధ రాష్ట్రాల ప్రతినిధుల ఎదుట గొప్పలు చెప్పారు. దీనిపై నిరుద్యోగులు మండిపడుతున్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, నిపుణులు, అధికారుల రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడారు. టీజీపీఎస్సీ జాబ్ క్యాలెండర్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.





## టాస్క్‌ఫోర్స్ పోలీసులకు బిగ్ షాక్..

మన సాక్షి గొంతుక డెస్క్ నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సీపీ సజ్జనార్ బిగ్ షాక్ ఇచ్చారు. ఒకేసారి 80 మంది సిబ్బందిని బదిలీ చేశారు. ఎస్ఐ నుంచి కానిస్టేబుల్ వరకు ర్యాంక్ అధికారులందరినీ అటాచ్ చేశారు.కొందరు అధికారులు టాస్క్‌ఫోర్స్ డిపార్ట్‌మెంట్ కొన్నేళ్లుగా పాతుకుపోయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల కాలంలో టాస్క్‌ఫోర్స్ అధికారులపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఒక నిందితుడిని తప్పించినందుకు భారీగా డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే టాస్క్‌ఫోర్స్ విభాగంపై సీపీ స్పెషల్ ఫోకస్ పెట్టారట. టాస్క్‌ఫోర్స్ విభాగం ప్రక్షాళనకే సీపీ ఈ నిర్ణయం తీసుకున్నారని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు.



# శాంతి, ప్రేమ మార్గంలో ప్రజాపాలన..

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసుప్రభువు బోధించిన శాంతి, ప్రేమ సందేశాలే స్ఫూర్తిగా తమ ప్రజా ప్రభుత్వం నాలుగు కోట్ల మంది ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తోందని పేర్కొన్నారు.సమాజంలో మత విద్వేషాలను అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే, ఇతర మతాలను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మత ప్రాతిపదికన దాడులకు పాల్పడితే ప్రభుత్వం సహించబోదని ఆయన హెచ్చరించారు. ఇతర మతాలను కించపరిచేలా మాట్లాడే వారిని కఠినంగా శిక్షించేలా శాసనసభ సమావేశాల్లో కొత్త చట్టాన్ని తీసుకువస్తామని ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు.

## యూనస్ ప్రభుత్వానికి 24 గంటల డెడ్ లైన్

మన సాక్షి గొంతుక డెస్క్ బ్లంగాదేశ్?లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. దుండగుల కాల్పుల్లో మృతి చెందిన స్టూడెంట్ లీడర్ షరీఫ్ ఉస్మాన్ హదీ అంత్యక్రియల అనంతరం శనివారం (డిసెంబర్ 20) రాజధాని ఢాకాలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.హదీ హత్యకు కారణమైన వారందరినీ 24 గంటల్లోపు అరెస్టు చేయాలని ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.లేదంటే దేశవ్యాప్తంగా భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.





## యూరియా యాప్ పేరుతో మరో మోసం


మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు. రైతులను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ రెడీ అయిందన్నారు. యూరియా కోసం రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్న రైతులకు సహాయం చేయాల్సింది పోయి మోసం చేయడానికి సిద్ధమైంది ఈ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు

## ప్లాస్టిక్ రహిత ఏపీ...



మన సాక్షి గొంతుక డెస్క్ ప్లాస్టిక్ రహిత లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం దశలవారీగా చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర సచివాలయాన్ని ప్లాస్టిక్ రహిత మండలంగా మార్చిన ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వైపు దృష్టి సారించింది. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా జనపనార, కాటన్ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# గుడి చుట్టూ ప్రదీక్షణ వృద్ధుడు దంపతులు



**మన సాక్షి గొంతుక/మల్యాల,** నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం ముత్యంపేట సర్పంచ్ గా దారం ఆది రెడ్డి గెలవాలని గ్రామానికి చెందిన దుబ్బాక నర్సవ్వ కొండగట్టు అంజన్న కు మోకాళ్ళ పై ప్రదక్షిణ చేస్తా మొక్కుకున్నట్లు తెలిపారు. మొక్కిన విధంగా దారం అది రెడ్డి విజయం సాధించడంతో స్వామి వారికి మొక్కిన మొక్కులు దుబ్బాక నర్సవ్వ దంపతులు శనివారం కొండగట్టు అంజన్న కు మోకాళ్ళ పై గుడి చుట్టూ ప్రదీక్షణ చేసి స్వామి వారికి మొక్కులు చెల్లించి తమ అభిమానం చాటుకున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి పోలీస్ కమిషనర్



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**21 వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు.చిన్న చిన్న కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు.రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదాలు,ఆస్తి విభజన కేసులు,వైవాహిక జీవితం,కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు,డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు,చెక్ బౌన్స్ కేసులు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు.న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

# కోల్బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన వాళ్ల హరీష్ రెడ్డ



**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక.**రామగుండం కార్పొరేషన్.చిరు వ్యాపారులకు అండగా నిలుస్తా, కాలుష్య కూరల నుండి నగరాన్ని కాపాడుకుందాం- వ్యా ల్ల హరీష్ రెడ్డి పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని చిరు వ్యాపారుల సమావేశం స్వాగత్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యా ల్ల హరీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులుగా ఎస్ కె మొయిన్ ఉద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్ డి ఇస్మాయిల్ బాబా, ముఖ్య సలహాదారులుగా ఎండి జాహీద్ పాషా, ప్రధాన కార్యదర్శి ఎస్.కె కిసాన్ సింగ్, కోశాధికారి ఎండి ముజాహిద్, సలహాదారులు బరువు వంశీకృష్ణ సంయుక్త కార్యదర్శి తిరుపతి కార్యవర్గ సభ్యులు నాయిమ్, అంకుష్,తాళ్లపల్లి సమ్మయ్య, సందీప్,ఎస్ డి ఇమామ్, ఎండి సాహిత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక క్షేత్రంలో గత రెండు మూడు దశాబ్దాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న మీ వ్యాపారాలకు ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యాలకు అండగా నిలుస్తానని, మీకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా నేను గాని వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రామగుండం పారిశ్రామిక ప్రాంతం ప్రస్తుత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో కాలుష్య కొరల్లో ఉందని కాలుష్య కోరల నుండి బయటపడేందుకు సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నేను చేసే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రస్తుత పాలకుల దౌర్జన్యాలకు, కూల్చివేతలకు, నిర్వార్య మైన వ్యాపారాలను తిరిగి నిర్మించేందుకు ప్రతి ఒక్కరు తనతో కలిసి రావాలని కోరారు. ఒకప్పుడు ఈ ప్రాంతం ఎంతో పేరు గాంచిందని ఇప్పుడు మాఫియాకు అడ్డగా మారిందని ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు, నూతన కలుషితం లేని ఉపాధి అవకాశాలు గల ఐటి, గ్రీన్ ప్రాజెక్టు లు వస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రజలు, యువత అనారోగ్య బారిన పడి చిన్న వయసులోనే మృత్యువత పడుతున్నారని దీని నుండి బయట పడేందుకు ప్రజాపాలన పేరుతో ఈ ప్రాంతాన్ని దోచుకుంటున్న పాలకులను తరిమికొట్టేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్లాస్టిక్ సామాన్లు అమ్మే ఎండి బషీర్ తల్లి జాన్ బి బేగం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి వ్యా ల్ల హరీష్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహీద్ పాషా, మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రవి నాయక్, మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, కో ఆప్షన్ నెంబర్ తస్లీమా భాను, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ మహిళా ఉద్యమకారుని పరుష స్వాతి, యువజన విభాగం అధికార ప్రతినిధి బూర్గు వంశీకృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి,మేకల రామస్వామి, మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్, బొట్లపోచం, శ్రీహరి, నడిపల్లి సాయి, ఎండి అత్తరుద్దీన్, రహమాన్, గొర్రె నర్సింగ్, యువరాజు నేత,ఉదయ్, శ్రీనివాసరావు, మోబిన్, కొండ సురేష్, పో యిల రవి, అనిల్, కడచర్ల శ్రీధర్, బండిరాజు, షరీఫ్, అంజయ్య,చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడ్ లోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ సంబరాలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**ముఖ్య అతిధిగా పాల్గొన్న గుర్రంపోడ్ సర్పంచి శ్రీ జాల యాదయ్య.... శనివారం గుర్రంపోడ్ లోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రంపోడ్ సర్పంచి శ్రీ జాల యాదయ్య క్రిస్మస్ కేక్ కట్ చేసి సెలెబ్రేషన్స్ ప్రారంభించారు. చిన్నారులు శాంట క్లాస్ వేషధారణలలో ఉత్సాహన్ని నింపారు. వివిధ నృత్యాలతో అలరించారు, యేసుక్రీస్తు పుట్టుకను గురించిన ఉపాధ్యాయుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా సర్పంచి జాల యాదయ్య మాట్లాడుతూ, యేసుక్రీస్తు బోధలు ప్రజలకు ఎంతో ఆదర్శమని, నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమించుమని చెప్పిన యేసు వాక్యాలు మానవ జీవన విధానానికి, శాంతి సమాధానానికి ప్రతీకలు అని అన్నారు. ఆ యేసు ప్రభువు అందరికి ఆయురారోగ్యాలు ప్రసాధించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యాయులు కదారి స్వామి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, పరిమళ, చంద్రకళ, రమాదేవి జిని, హసీనా, దివ్య, జ్యోతి, సుబి, సోనాలి, దివ్య, అఖిల, రేణుక, నవీన్ మరియు విద్యారర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మధిర పట్టణానికి చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పత్తేపరపు సంగయ్య పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలవరపు చక్రి,ఓబుల లక్ష్మారెడ్డి,పుట్టా పుల్లారావు పాల్గొన్నారు.



## డ్రైనేజీ నీటితో నిండిన కొమురవెల్లి మల్లన్న చెరువు

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో ఉన్న మల్లన్న చెరువు లో డ్రైనేజీ నీరు కలవడం వల్ల నీరు పూర్తిగా కలుషితం అవుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ శనివారం రోజు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సుమారు 2 కోట్ల రూపాయలతో మల్లన్న చెరువును సుందరీకరణ చేయడం జరిగిందన్నారు. మల్లన్న చెరువును తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలు నింపడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆలయ సమీపంలో ఉన్న గృహాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు మల్లన్న చెరువులో కలువడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని అన్నారు. మల్లన్న జాతర ఉత్సవాలు సమీపిస్తున్న ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు పూర్తిగా పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే మల్లన్న చెరువును పరిశీలించి, శుద్ధమైన నీరును భక్తులకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక భరోసా



**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక**రామగుండం అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,స్థానిక 30వ డివిజన్ మల్లికార్జున్ నగర్లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయినకొట్టం సుజాత రాజేష్ శనివారం రూ.10,000/- నగదు ఆర్థిక సహాయం అందజేశారు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నెలకంటి రాము.ఈ సందర్భంగా యువ నాయకుడు నెలకంటి రాము మాట్లాడుతూ,“అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాన్లు కోల్పోయిన కుటుంబాల బాధ మన అందరిదీ. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల పక్కన నిలబడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ ప్రజల కష్టాలను దగ్గరుండి చూసే ప్రజానాయకులు. ఆయన ఆదేశాల మేరకే ఈరోజు బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశాము.ఈ సహాయం తాత్కాలికమే అయినప్పటికీ, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకునే బాధ్యతను మేము తీసుకుంటున్నాం. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం, ఇతర సంక్షేమ పథకాలు అందేలా అధికారులతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తాం.ప్రజల కష్టాల్లో పక్కన నిలబడే నాయకత్వమే నిజమైన రాజకీయమని, మాటలకే పరిమితం కాకుండా చేతుల్లో చూపించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు. మల్లికార్జున్ నగర్ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకొస్తామని” ఆయన స్పష్టం చేశారు.

# గ్రూప్ 3 ఉద్యోగం సాధించిన గుర్రంపోడు వాసి ఇటికాల మహేష్.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన ఇటికాల మహేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో హైదరాబాదు నాంపల్లిలోని మైనారిటీ సంక్షేమ శాఖలో రాష్ట్రస్థాయి ఉద్యోగాన్ని సాధించాడు.చిన్నప్పటి నుండి కష్టపడే మనస్తత్వాన్ని కలిగి ప్రతి విషయాన్ని కూలంకషంగా విశ్లేషించే గుణం కలిగిన ఇటికాల మహేష్ గుర్రంపోడు మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్లో పదవ తరగతి,నల్లగొండ విద్వాన్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్,హైదరాబాదు నిజాం కళాశాలలో డిగ్రీ,హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెస్సీ చదివి మొక్కవోని అకుంఠిత దీక్షతో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమై మొత్తం మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో హైదరాబాదు నాంపల్లి లోని తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాడు. గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన ఇటికాల మహేష్ తండ్రి  అనారోగ్యంతో మృతి చెందగా తన తల్లి ఎంతో కష్టపడి ప్రతిరోజు వ్యవసాయ పనులకు కూలికి వెళ్లి తన కుమారుడు ఏదో ఒకరోజు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి సమాజంలో గొప్ప స్థానంలో నిలవాలనే పట్టుదలతో మహేష్ ను హైదరాబాదులో ఉంచి ప్రతినెల ఖర్చులకోసం తాను కూలి పనులు చేసి కష్టపడ్డ డబ్బులను మహేష్ కు పంపించి కుమారుడిని చదివించింది.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఇటికాల మహేష్ మాట్లాడుతూ.. తాను ఈరోజు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం వెనక తన విజయం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన తన తల్లికి అదేవిధంగా ప్రాథమిక స్థాయి మరియు హై స్కూల్ స్థాయిలో తనకు చక్కటి బోధనలు చేసి ప్రోత్సాహాన్ని అందజేసిన గుర్రంపోడు విజ్ఞాన్ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తాను ఇంతటి ఘన విజయాన్ని సాధించడం వెనుక దాగి ఉన్న తన గురువుల సృజనాత్మకతను,బోధనా కౌశల్యాన్ని మహేష్ కొనియాడారు. మొక్కవోని పట్టుదలతో దీక్షగా చదివి గ్రూప్-3 లో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన ఇటికాల మహేష్ ను గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన బంధువులు,గురువులు, స్నేహితులు,శ్రేయోభిలాషులు అభినందించారు.



## నవశకం ఆధ్వర్యంలో బనిగండ్లపాడు సర్పంచ్ జయరాజు కి సన్మానం

**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా, విజయం సాధించిన బలుసుపాటి జయరాజు ని నవశకం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ పెద్దలు ప్రముఖ వైద్యులు కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటా రాంబాబు మరియు నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ మండల ఇంచార్జ్ మారబత్తుల మోహన్ రావు ప్రధాన కార్యదర్శి సగ్గుర్తి వెంకటేష్ కోశాధికారి దేవరకొండ సుధాకర్ మొగులూరు మోహన్ మరియు గ్రామ పెద్దలు ఉప్పెల్లి జాన్ కూరపాటి భాగ్యరాజు నాన్నయ్య శబరి  నంద్రు పురుషోత్తం అల్లప్ప రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 29వ తేదీ నుండి ప్రజావాణి యధాతధం

**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్:**2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని, ఈ కారణంగా ఈ నెల 22వ తేదీ సోమవారం రోజున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తూ ఈ నెల 29వ తేదీ నుండి యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.


# బండనాగారంలో ప్రజల తీర్పు క్లీన్ స్వీప్!

### సర్పంచ్ నుంచి వార్డ్ వరకు ఏకపక్ష మెజార్టీ బండ నాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లాలోనే అరుదైన రాజకీయ ఫలితంగా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామం నిలిచింది. గ్రామ సర్పంచ్ పదవితో పాటు అన్ని వార్డ్ నెంబర్లను ఒకే వైపు పూర్తిస్థాయి మెజార్టీతో గెలిపిస్తూ గ్రామ ప్రజలు క్లీన్ స్వీప్ తీర్పును ప్రకటించారు. ఒకే వైపు సమగ్ర మద్దతు లభించడం జిల్లాలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యలపై నిరంతర స్పందన చూపిన నాయకత్వానికి ప్రజలు తమ ఓటుతో స్పష్టమైన ముద్ర వేశారు. సర్పంచ్ నుంచి వార్డ్ సభ్యుల వరకు సమిష్టి విజయం సాధించడంతో గ్రామ పాలనలో ఎలాంటి అడ్డంకులు లేకుండా అభివృద్ధి పనులు ముందుకు సాగనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి సందిగ్ధత లేకుండా ఇచ్చిన ఈ తీర్పు గ్రామ రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఒకే వైపు సంపూర్ణ ఆధిపత్యం నెలకొనడంతో గ్రామ పాలనలో ప్రతిపక్ష పాత్ర దాదాపు శూన్యంగా మారింది. ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నాయకత్వానికి ఈ విజయం బలమైన రాజకీయ బలంగా మారగా, వ్యతిరేక శక్తులకు ఇది హెచ్చరికగా మారిందని వ్యాఖ్యానిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన అనే నినాదాలతో ముందుకు వచ్చిన నాయకత్వాన్ని ప్రజలు ఏకగ్రీవంగా ఆదరించారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. సర్పంచ్ నుంచి వార్డ్ సభ్యుల వరకు ఒకే గూటికి చెందిన పాలకవర్గం ఏర్పడటంతో ఇక గ్రామంలో అభివృద్ధి పనులకు అడ్డంకులు ఉండవని, రాజకీయ ఆటలు సాగవని గ్రామస్థులు స్పష్టంగా చెబుతున్నారు. సర్పంచ్ ఇజ్జగిరి రాములు, వార్డ్ నెంబర్లు వరుసగా 1. చల్ల సురేందర్ రెడ్డి2. గాజ పద్మ 3. ఆరెళ్ళ భాస్కర్4. ఇజ్జగిరి బాలలక్ష్మి5. శ్రీధర్ రెడ్డి6. మానేపల్లి మల్లయ్య7. మానేపల్లి జయలక్ష్మి8. శివరాత్రి నరేష్ గా ఎన్నుకోబడ్డారు.ఈ ఫలితంతో జిల్లా రాజకీయాల్లో బండనాగారం పేరు ప్రత్యేకంగా వినిపిస్తుండగా, రానున్న రోజుల్లో ఇదే మోడల్ ఇతర గ్రామాలకు దిశానిర్దేశం చేస్తుందన్న చర్చ జోరుగా సాగుతోంది. ఓటు వేసి గెలిపించిన ప్రజలకు సర్పంచి ఇజ్జగిరి  రాములు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు.

## సర్పంచ్ పాలక వర్గం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు...




**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలంలోని, గోపాల్ నగర్ గ్రామంలో 22వ తారీఖున సర్పంచ్ పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు కోసం పాత పంచాయతీ కార్యాలయం  సిద్ధమైంది. రెండేండ్ల సుదీర్ఘ విరామం అనంతరం నూతన సర్పంచ్ బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు జరుగుతుండటంతో గ్రామ పంచాయతీ కార్యాలయం నూతన శోభను సంతరించుకుంది. కార్యాలయాన్ని సిబ్బంది శుభ్రపరచి, రంగులు వేసి అలంకరిస్తున్నారు. ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నారు.ఈ నెలలో మూడు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు ఈ నెల 22న అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ కార్యాలయ భవనం మంజూరు చేయగా, ప్రారంభోత్సవా పనులు నిర్వహించగా, నిధుల సమస్యలతో అర్ధాంతరంగా  నిలిచిపోయాయి.గ్రామపంచాయతీ కార్యాల యానికి తగిన స్థలం ఉన్న గతంలో శంకుస్థాపన చేసినప్పటికీ భవన నిర్మాణం అక్కడే నిలిచిపోయింది.  దీనిపై గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వ హాయంలో అయినా నూతన భవనం నిర్మించాలని, సర్పంచ్ అభ్యర్థులు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ నాయకుడి ఇంటి వద్ద ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అల్వాల రమేష్



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండల కేంద్రంలో అల్వాల రమేష్ ఇంటి వద్ద మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 25 తేదీన క్రిస్మస్ సందర్భంగా ముందస్తుగా క్రైస్తవ సోదరి, సోదరులతో కలిసి మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఏసుప్రభువు జన్మదిన వేడుకలు ముందస్తుగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభువుని ప్రార్థించి ప్రజలను కాపాడాలని లోకాన్ని రక్షించాలని వేడుకున్నారు.ప్రభువు పాపులను రక్షించడానికి ఈ లోకానికి వచ్చిన సంరక్షకుడని తెలిపారు. ఈ సందర్భంగా దైవజనులు ఫాదర్ సోలో మెనూ, మార్తా, అన్వేష్, స్టాలిన్, మార్క్, లాజర్ ,స్వామి దాస్, పైసా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక

ఆదివారం21డిసెంబర్2025



# సింగారం ఉపసర్పంచ్ గా వన్నవాడ రవీందర్ రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నజ్దిక్ సింగారం గ్రామ ఉప సర్పంచ్ గా వన్నవాడ రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈనెల 17న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రవీందర్ రెడ్డి నజ్దిక్ సింగారం గ్రామంలో 8వ వార్డులో వార్డు సభ్యునిగా పోటీ చేసి సమీప ప్రత్యర్థి పై విజయం సాధించాడు. అనంతరం జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికపై వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి కి సానుకూలంగా మద్దతు ఇచ్చారు. దీంతో సింగారం ఉప సర్పంచ్ గా బిజెపి పార్టీ కి చెందిన వన్నవాడ రవీందర్ రెడ్డి నీ ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి ఎన్నికల ధ్రువపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తాను కీలకంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో కావాల్సిన మౌలిక సదుపాయాలు పాలకవర్గంతో కలిసి గ్రామ అభివృద్ధిలో భాగం పంచుకుంటామన్నారు. రవీందర్ ఎన్నికపై బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా రేపు పాలకవర్గం ప్రమాణ స్వీకారం గ్రామపంచాయతీలో ఉంటుందని తెలిపారు.

### నేడు అజీజ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# గాంధీజీ విగ్రహం వద్ద నిరసన



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగించినందుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల అజీజ్ నగర్ లో నేడు ఆదివారం ఉదయం గాంధీజీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీమ్ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రెటరీ వంశీ చంద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసిలు, నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని భీమ్ భరత్ కోరారు.



# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ

**మన సాక్షి గొంతుక / తొర్రూర్ డిసెంబర్ 20.** ప్రభుత్వ విద్యార్థుల, మరియు పాఠశాలలకు చేయూతనివ్వడం ప్రశంసనీయమని తొర్రూరు మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. శనివారం ఆయన తొర్రూరు లోని సంఘమిత్ర పొదుపు పరపతి సంఘం ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్ర%శీ%లోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం నాలుగో తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు, సుమారు రూ.లు 3 వేలు విలువైన,గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి ప్రవేశానికి ఉపయోగపడే ఉమ్మడి ప్రవేశ పరీక్షాదర్శిని (ఎంట్రన్స్ గైడ్) ల ను పంపిణీ చేసే కార్యక్రమ%శీ%లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తును ఆశించి వారి ఉన్నత చదువులకు ఉపయోగపడే విధంగా తోడ్పడుతున్న సంఘమిత్ర సభ్యులను అభినందించారు, ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి,ఉపాధ్యాయులు సరిత,సునిత,సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్,శిరీష, యమున, సతీష్,తొర్రూరు సంఘమిత్ర పొదుపు పరపతి,మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంగళంపల్లి కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి యాకయ్య,కోశాధికారి (మేనేజర్)చిలుక మల్లేష్, గ్రామీణ వైద్యులు ప్రకాష్,చంద్రయ్య,రాము,డి. రాజేశ్వరి,జి.వెంకన్న,సుజాత, పరుశు రాం,యాదగిరి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో వసతులు గృహాలు టీటీడీ నిధులతో 96 గదుల సత్రం నిర్మాణం.



**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్** మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తీపి కబురు అందించింది. సుమారు రూ. 35.19 కోట్ల వ్యయంతో కొండగట్టులో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 96 గదుల సత్రం నిర్మాణానికి టీటీడీ పాలకమండలి ఆమోదముద్ర వేసింది.గతంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సమయంలో, ఆలయ నిర్వాహకులు మరియు వేలాదిగా తరలివచ్చే భక్తులు అక్కడ ఎదుర్కొంటున్న వసతి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా భక్తుల సౌకర్యార్థం ఒక భారీ సత్రం మరియు 'దీక్షా విరమణ మండపం' నిర్మించాలని వారు విన్నవించారు.భక్తుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ప్రభుత్వం మరియు టీటీడీ యాజమాన్యం నిధులను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన 'అమరజీవి జలధార ప్రాజెక్ట్' శంకుస్థాపన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. భక్తుల కోరిక మేరకు నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబుకు, టీటీడీ ఛైర్మన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కొత్త సత్రం అందుబాటులోకి వస్తే కొండగట్టుకు వచ్చే భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### శ్రీనిధి విద్యాసంస్థల కరస్పాండెంట్ బ్రాహ్మణపల్లి సర్పంచ్ కనకతారాకి

# అభినందన సభ







**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** మధిర పట్టణంలో గల శ్రీనిధి జూనియర్ కళాశాలలో విద్యాసంస్థల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో నూతనముగా ఎన్నికైన బ్రాహ్మణపల్లి సర్పంచ్ శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ కుమార్ నెహ్రూ సతీమణి కరస్పాండెంట్ కనకతారా కి ఘన సన్మానం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా శ్రీనిధి విద్యాసంస్థల సిబ్బంది మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో బ్రాహ్మణపల్లి గ్రామాన్ని నియోజకవర్గంలో మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దాలని సూచించినారు.



# సింగరేణి నిధులతో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రారంభోత్సవం

**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక** గోదావరిఖనికార్పొరేషన్ ఏరియా.వీర్లపల్లి కోక్కిరాల శ్రీనివాసరావు అధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆదేశాలమేరకు సింగరేణి క్యాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రభుత్వ సంస్థ జీడికే శ్రీనివాసరావు 7 ఎల్ ఈ పి కమ్యూనిటీ డెవలప్మెంట్ అండ్ పి హెచ్ కమిట్మెంట్ నిధుల ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్ ఓ 2 జిఎం రాములు జిఎం పర్సనల్ అరవింద్ రావు వేణు మేనేజర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని వీర్లపల్లి సంబంధించిన మహిళలు అందరు సద్వినియోగం పరుచుకోవాలని దీని ద్వారా కూటికలు మరియు డైలీ ఉపయోగించుకునే క్యారీ బ్యాగ్స్( సంచులు) నేర్చుకోవాలని ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోల్లపల్లి రాయమల్లు గౌడ్, కందుల సతీష్ మాజీ కార్పొరేటర్ , అర్జున్ రావు,
ఓల్లాల రామారావు కొత్తపెల్లి రాజు సొల్లు కుమార్ వేణుగోపాలరావు, శ్రీకాంత్ రెడ్డి, జంగ మనోజ్, షేక్ అక్బర్, చంద్రగిరి మల్లేష్ షేక్ అక్బర్ అధిక సంఖ్యలో గ్రామ మహిళలు ప్రజలు పాల్గొన్నారు

# సింగరేణి ని బ్రష్టు పట్టిస్తున్న కొంతమంది అధికారులు.



**గోదావరిఖని సింగరేణి మైన్స్ ఏరియా. మన సాక్షి గొంతుక.** సింగరేణి ఏరియా.లాభాల్లో ఉన్న సంస్థ కీర్తి ప్రతిష్టలను దెబ్బ తీస్తున్నారు. రిటైర్డ్ ఐన కార్మికులు తమ క్వార్టర్ ను ఖాళీ చేస్తేనే లాభాల్లో వాటా, దీపావళి బోనస్ చెల్లిస్తామని సర్క్యులర్ ను జారీ చేయడం దుర్మార్గమైన చర్య.యాజమాన్యం తీరుపై మండిపడ్డ గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య. సింగరేణిలో కొంతమంది అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండటంతో లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థ కీర్తిప్రతిష్టలను దెబ్బతీస్తూ, సంస్థ ను బ్రష్టు పట్టిస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య యాజమాన్యం తీరుపై ఒక ప్రకటన లో మండిపడ్డారు. సంస్థ యొక్క భవిష్యత్తు నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారని భవిష్యత్తులో అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ ఒక కీలక దశ.. ఉమాశంకర్







**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** బోనకల్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంచి చదువు, సరైన ప్రణాళికతో మాత్రమే విద్యార్థి జీవితంలో గొప్ప భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం కలుగుతుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కే ఉమాశంకర్ అన్నారు. బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రై సంస్థ ఆధ్వర్యంలో వారి యొక్క కెరీర్ గురించి కౌన్సిలింగ్ శేషన్న నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఉమాశంకర్ ముఖ్య అతిథులుగా వచ్చి వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది చాలా కీలకమైన దశ అని ఈ దశలో విద్యార్థులు తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి మాత్రమే వారి యొక్క భవిష్యత్తు నిర్మితమై ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ గ్రూపు విద్యార్థులు జీవితంలో రాణించటానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని వీటిలో ప్రముఖంగా ఇంజనీరింగ్ సాఫ్ట్వేర్ మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో అవకాశం ఉంటుందని,బైపిసి విద్యార్థులకు మెడికల్ ఫీల్డ్ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని అదే విధంగా కామర్స్ విద్యార్థులకు అకౌంటెన్సీ రంగంలో ఆర్ట్స్ విద్యార్థులకు వివిధ ప్రభుత్వ శాఖలలో కొలువు సాధించే విధంగా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు.అయితే ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే విద్యార్థులు వారికి ఉన్న టైమ్ ని సరైన దిశలో సరైన విధంగా ఉపయోగించుకొని ఒక ప్రణాళిక ప్రకారం చదువుకుని ఆయా పరిస్థితులకు అనుగుణంగా సరైన కోర్సుని ఎంపిక చేసుకున్నట్లయితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్ ను సరైన దిశలో ఉపయోగించుకున్నట్లయితే పిల్లలకు ఒక గైడ్ లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు జోనాతాన్ బాబు,రాజేంద్ర కుమార్,లక్ష్మీకాంతం, పద్మావతి,రామకృష్ణ,రమేష్, రాజేందర్,ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ,లైబ్రరీ యన్ మోహన్,ఎల్డిసి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు క్రై సంస్థ బాధ్యులు కె విజయ్ కుమార్,సురేష్,కార్తీక్, కరుణ,అరుణ నరసమ్మ, గురవమ్మ,రాణి లాల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్పంచ్ లకు ఉపసర్పంచ్ లకు సన్మానం

గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక.తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో ఎల్కలపల్లి, గుంటూరుపల్లి గ్రామాల సర్పంచ్ లను ఉపసర్పంచ్ లను ఘనంగా సన్మానించినా ఉమ్మడి ఎల్కలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ చిలుముల నాగరాజు మాజీ సర్పంచ్ రాజ్ కుమార్,దేవి లక్ష్మీ నర్సయ్య బయ్యపు ప్రభంజన్ రెడ్డి, నల్లాల ప్రణీత్ బాబు, చిలుముల ప్రేమ్, నెలకంటి రాము, ఈ కార్యక్రమంలో ఎల్కలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎరుకల అంజయ్య ఉపసర్పంచ్ గర్రెపల్లి శ్యాం, గుంటూరుపల్లె సర్పంచ్ ఎర్రం హరినాథ్ రెడ్డి, ఉపసర్పంచ్ మెట్టు రామదాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ చేసి.. గ్రూప్-3 సాధించి గొల్లపెల్లి వాసి



జగిత్యాల జిల్లా డిసెంబర్ 20 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలనికి చెందిన సిరికొండ శ్రీకాంత్ గ్రూప్-3 ఉద్యోగం సాధించారు. సీనియర్ అకౌంటెంట్ ట్రెజరీస్ హెచ్ ఓ డి ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం వచ్చింది. శ్రీకాంత్ బీటెక్ పూర్తి చేశాడు తల్లిదండ్రులు సిరికొండ చంద్రయ్య శంకరవ్వ.వ్యవసాయం కుటుంబమైనప్పటికీ కష్టపడి చదివించిన.తల్లిదండ్రుల కష్టానికి శ్రీకాంత్ ఫలితం దక్కించారు.



## లింగాల కమల్ రాజును విమర్శించే స్థాయి నీది కాదు.

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలో గల బిఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ సూరంశెట్టి కిషోర్ ఓ రాజకీయ అజ్ఞాని అని,మా నాయకుడు మీద నాలుగు సార్లు పోటీ చేసి గెలవడానికి మీ నాయకుడు చివర్లో ఎన్ని అడ్డదారులు తొక్కాడో ప్రజలందరికీ తెలుసు.మొన్న జరిగిన పంచాయతీ ఎలక్షన్లో మా వంగవీడు గ్రామంలో ఎన్నికల కౌంటింగ్ జరుగుతుంటే నువ్వు మా గ్రామానికి వచ్చి ఎందుకు ఉన్నావు కౌంటింగ్ లో ఏం జరిగిందో మాకు తెలుసు, మేము చెప్పిందే మా నాయకుడు చెప్పాడు ఆర్ఓ రెండు సార్లు ఓట్లు లెక్కిస్తే మాకు మూడు ఓట్లు ఎక్కువ వచ్చినవి అని మీ ఏజెంట్లు కూడా తెలుసు.మీ పార్టీ గ్రామ నాయకుడు కౌంటింగ్ హాల్ నుండి బయటకు వచ్చి ఫోన్ ఎవరితో మాట్లాడాడు. మాట్లాడింది వాస్తవమా?... కాదా?... తర్వాత ఆర్ఓ జయరాజు బయటకు వచ్చి ఫోన్ మాట్లాడింది ఇది వాస్తవమా కాదా.గురువింజ సామెతలాగా మాట్లాడడం నీకు అలవాటు అయినది. కచ్చితంగా ఆర్ఓ ఎన్నికల కౌంటింగ్ లో మమ్మలని మోసం చేసింది వాస్తవం.ఇది తెలుసుకోకుండా ఒక రాజకీయ అజ్ఞానిలాగా మాట్లాడటం నీకు తగదు. నీతులు వల్లించడం మానుకొని వాస్తవాలు మాట్లాడటం నేర్చుకో.ఆర్ఓ తప్పు చేయకపోతే మరుసటి రోజు మా సర్పంచ్ అభ్యర్థి ఇంటికి వచ్చి ఎందుకు బతిమిలాడాడు.నీకు దమ్ముంటే ఆర్ఓ ను సస్పెండ్ చేయించు.ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొగ్గుల వీరారెడ్డి,దర్శి మురళి, బాణావత్ బింగి,భూక్య బద్రు, వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి తోటపల్లి వెంకటేశ్వర్లు దొండపాటి సతీష్ మరియు తదితర టిఆర్ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు





జగిత్యాల జిల్లా డిసెంబర్ 20 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం,మల్లన్నపేట గ్రామం లో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయము (దొంగ మల్లన్న) షష్టి ఏడు వారాలు జాతర ఉత్సవాల సందర్భంగా శనివారం హుండీలు విప్పి లెక్కింపగా 23,08,733-00 రూపాయలు,మిశ్రమ బంగారం: 7 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి: 550 గ్రాములు వెళ్ళినది.వివిధ సేవా టికెట్ల ద్వారా రూ లు: 7,08,720-00/- రూపాయలు ఆదాయం వచ్చినది. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమం లో జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి ఫౌండర్ ట్రస్టీ కొందూరి శాంతయ్య, ఈవో ముద్దం విక్రమ్,పూజారి రాజేందర్, ఎస్సై యం. కృష్ణ సాగర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది,ముత్యాల స్వామి,లంబ లస్మయ్య మద్దెల జగన్, దేవాదాయ శాఖ సిబ్బంది: శివ కేశవ్, రవీందర్, శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, లక్ష్మీపూర్ బ్రాంచ్ సిబ్బంది గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## కొండాపురం శ్రీశైలంను బి ఆర్ ఎస్ నుంచి శాశ్వత బహిష్కరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:నంది వనపర్తి సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా 8 వ వార్డు సభ్యుడుగా పార్టీ నుంచి టికెట్ పొంది పార్టీ కార్యకర్తలు ఆయన ప్రచారంలో అహర్నిశలు శ్రమించి గెలిపించుకున్నారు. గెలిచిన మరునాడే బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని నాయకుల చేతుల మీదుగా పార్టీ శాలువా ధరించి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ లో చేరిన శ్రీశైలం ఫోటోలు సోషల్ మీడియా వేదికగా వైరల్ కాగా బిఆర్ఎస్ కార్యకర్తల్లో ఆగ్రహాన్ని నింపింది. కొండాపురం శ్రీశైలం పార్టీలో ఉండడానికి వీలులేదని, తక్షణమే పార్టీ నుండి బహిష్కరించాలని, గతంలో తప్పులు చేసిన పార్టీలో చేర్చుకున్నామని, ఇక క్షమించడానికి వీలులేదని కొండపురం శ్రీశైలం ను శాశ్వతంగా పార్టీ నుంచి బహిష్కరించాలని పార్టీ పెద్దలకు నందివనపర్తి పార్టీ కార్యకర్తలు తెలిపారు. నంది వనపర్తి పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి దగ్గరికి ఈవిషయాన్ని తీసుకుపోగా మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ తో చర్చించి కొండాపురం శ్రీశైలం ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు నంది వనపర్తి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ డాక్టర్ వార్త్యావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒంగురు రాజు, కార్యదర్శి చందు, నాయకులు కార్యకర్తల సమక్షంలో కొండాపురం శ్రీశైలం ను పార్టీ నుంచి శాశ్వత బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించారు.

## వర్ర వెంకట్ రెడ్డి-గంగా భవని ఇంటి ని సందర్శించిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా మున్సిపాలిటీ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు వర్ర వెంకట్ రెడ్డి - గంగాభవాని గత సంవత్సరం(11- 11- 2024) నాడు మాచే నూతనంగా నిర్మించిన గృహమునకు గృహప్రవేశానికి ఆహ్వానించగా ఆరోజు వీలు కుదరకపోవడంతో ఈసారి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి వచ్చినప్పుడు కచ్చితంగా మీ ఇంటికి వస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీ మేరకు ఈరోజు 20/12/2025 నా హాలియా పట్టణంలోని మా స్వగృహానికి విచ్చేసి మా ఆతిథ్యాన్ని స్వీకరించి మమ్ములను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి , టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ , నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కి ఇవే మా హృదయపూర్వక కృతజ్ఞతలు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి తో తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో పనిచేసిన ఉద్యమ సందర్భాలను,జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. మరియు ప్రస్తుతం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను, పరిస్థితులను తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి కి సవివరంగా వివరించడం జరిగింది


## వెంకటాపురం పోలీస్ స్టేషన్లో జయపాల్ మిస్సింగ్ కేసు నమోదు



వెంకటాపురం డిసెంబర్ 20మన స్వాక్షి గొంతుక ప్రతినిధి : ములుగు జిల్లా, వెంకటాపురం మండల, కేంద్రం లోని శివారు,బీ.సీ. మరిగూడెం పంచాయతీ నేలారిపేట ఎండమల్ల జయపాల్ అదృశ్యం కేసు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన, యన్నమల్ల జయరాజు చిన్న కుమారుడు యన్నమల్ల జయపాల్ వయస్సు(17) సం బీఎస్సీ ప్రధమ సంవత్సరం విద్యార్థి కనపడటం లేదని, విద్యార్థి తండ్రి జయ రాజు వెంకటాపురం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వెంకటాపురం ఎస్.ఐ. కె. తిరుపతిరావు కథనం ప్రకారం కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 18.వ తేది గురువారం రాత్రి 10:30 గంటల సమయంలో, జయపాల్ తన స్నేహితులతో కలిసి, దానవైపేట గ్రామ శివారులోని గోదావరి నది ఒడ్డుకు పార్టీ చేసుకోవడానికి వెళ్లారు., అక్కడ అతను ఒక్కడే ఫోన్ మాట్లాడుకుంటూ, ఇసుకలో గోదావరి వైపు నడుచుకుంటూ వెళ్ళి, రాత్రి చీకటిలో దారి తెలియడం లేదని, తన స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. వాట్సాప్ లొకేషన్ పంపినప్పటికీ, అతని ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఎటుపోయారు అని స్నేహితులను ఆరా తీసి వెతకగా తన కుమారుడు కనబడడం లేదని చివరికి కుటుంబ సభ్యులు, మరియు గ్రామస్థులు గోదావరి ఇసుక తిన్నెల ప్రాంతంలో వెతికినా ఫలితం లేకపోయిందని,మిస్ అయిన బాలుడి తండ్రి జయరాజు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్లు ఎస్.ఐ కే. తిరుపతిరావు, గురువారం రాత్రి మీడియాకు విడుదల చేసిన ప్రెస్ నోట్ లో తెలిపారు.

### ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించేలా

## సిద్ధంగా ఉండాలి





మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ జిల్లా :ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించి ప్రజారక్షణ చర్యలు చేపట్టేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, నీటిపారుదల, పశుసంవర్ధక, పోలీస్, వ్యవసాయ, అగ్నిమాపక, రహదారులు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య ఇతర అధికారులతో రక్షణ చర్యల ప్రణాళిక రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజా రక్షణ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో వరదలు సంభవించినప్పుడు జాతీయ, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ఆర్మీ సిబ్బంది వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాద సమయంలో ప్రజలకు చేయవలసిన ప్రమాద హెచ్చరికలు, ప్రజా అవగాహన కొరకు చేపట్టవలసిన చర్యలు తెలుసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్(%జూర్రా%) వ్యవస్థ, అత్యవసర నిర్వహణ కేంద్రాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, విపత్తుల సమయంలో వినియోగించుకుని చేపట్టవలసిన ప్రజా రక్షణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. వర్షాల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డేటా బేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ద్వారా వివరాలు తీసుకొని రక్షణ చర్యల దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని విపత్తు ప్రభావిత ప్రాంతాలను తక్షణమే గుర్తించాలని, క్రమబద్ధమైన నిర్వహణ ప్రక్రియ కలిగి ఉండాలని తెలిపారు. పునరావాస కేంద్రాలలో కనీసం 10 రోజులు ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

